డిప్యూటీ సీఎం, మంత్రులకు ఘన స్వాగతం

సుల్తానాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి/సుల్తానాబాద్/జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 31 : రామగుండంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సలహాదారుడు హరిహర వేణుగోపాల్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛాలు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ అభివృద్ధిపై చర్చించారు. ఇక్కడ రామగుండం సీపీ ఎం శ్రీనివాస్, తహసీల్దార్ కుమారస్వామి, బీ ధర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్‌ఈ విజేందర్, డీఈలు దాసరి శంకర్, బాలకృష్ణన్, సూర్యనారాయణరెడ్డి, ఏడీఈ భాష, 1535 యూనియన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్‌రావు, సతీశ్, అబ్బయ్యగౌడ్, రవీందర్, తిరుపతి, కిశోర్, రాములు, శేఖర్, గాదాసు రవీందర్, గరిగె శ్రీనివాస్ తదితరులున్నారు.

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి

మంథని, ఆగస్టు 31: మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులు, కార్మికుల కోసం శనివారం వైద్య శిభిరం నిర్వహించి, పరీక్షలు చేశారు. గద్దలపల్లి పీహెచ్‌సీ డాక్టర్ సృజన్, పల్లె దావఖాన డాక్టర్ శివాని, సీహెచ్‌వో డాక్టర్ సంపూర్ణతో పాటు వైద్య సిబ్బంది మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు జ్వరం, బీపీ మొదలగు పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య శిబిరాన్ని నిర్వహించామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి, హెచ్‌ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్ సరస్వతి, టీబీ సూపర్‌వైజర్ వరలక్ష్మి, ఏఎన్‌ఎం స్వప్న, ఆశ కార్యకర్తలు కమల, రూప, భాగ్యలక్ష్మి, స్రవంతి, స్వప్న, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!
★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088.
NTK-325625

ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

CHANGE OF NAME
★I, KUNARAPU NARSAIAH, S/o. Kunarapu Bhoomaiah, R/o. H.No. 2-37/6/2/5/A/1, Sairam Nagar, Road No. 2, Seetharampur, Karimnagar-505 001, TS. Hereby inform that in My Passport, My Spouse Name recorded by My Father Name as KUNARAPU BHOOMAIAH, I have Married with KUNARAPU ARUNA. Now I am intending to Change My Spouse Name with My Wife Name as KUNARAPU ARUNA.
NT-336808

LAND FOR SALE
★వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. 7 ఎకరాల పొలం, బోరు బావితో సింగిల్ బిట్, భూపాలపల్లి జెన్‌కో దగ్గరగా. Ph: 7386700739.
NT-1262

PASSPORT LOST
★Mandadi Sai Prashanthi D/o Sathyanarayana Reddy, H.No. 4-3-83, Reddywada, Sircilla Town & mandal, Rajanna Sircilla Dist. My Passport No. L3758830 Lost in my House.
NTK-325545

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
"పేరు మార్చిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 191, 9182 777 189

డిప్యూటీ సీఎంకు వినతుల వెల్లువ

పెద్దపల్లి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ జిల్లా జేఏసీ చైర్మన్ బొంగాని వెంకటేశ్ గౌడ్

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 31: గోదావరిఖని పర్యటనకు విచ్చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పలువురు వినతిపత్రాలు సమర్పించారు. నూతన 800 మెగావాట్ల ప్లాంటును జెన్‌కో ద్వారా చేపట్టాలని 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశికలత పేర్కొన్నారు. స్థానికంగా నిర్మాణానికి అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, అనేక మందికి ఉపాధి లభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంతోపాటు కేటీపీఎస్, కేటీపీపీలో మిగిలిపోయిన అర్టిజన్ల నియామకాలను క్రమబద్ధీకరించాలని డిప్యూటీ సీఎంకు హెచ్ 43 వర్కర్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, మహమ్మద్ మోయిన్, మొహమ్మద్ ఆఫ్సార్ వినతి పత్రం అందజేశారు.

టీజీఎంసీ దాడులను ఆపాలి

పెద్దపల్లి, ఆగస్టు 31 : కొద్ది రోజులుగా ఆర్ ఎంపీ, పీఎంపీలపై టీజీఎంసీ బృందం దాడులను ఆపాలని కోరుతూ ఆర్ఎంపీలు, పీఎంపీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం, మంత్రుల కాన్వాయ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. జై ఆర్ఎంపీ, పీఎంపీ అని, ఆర్ఎంపీ, పీఎంపీల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. అనంతరం తమపై జరగుతున్న దాడులను ఆపాలని, సమస్యలను పరిష్కరించాలని డీప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఆర్ ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ ఎంపీ ఎంపీఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మూర్తి, రవీందర్‌రెడ్డి, నవీన్, అశోక్ గౌడ్, పోచాలు తదితరులు పాల్గొన్నారు.

పే స్కేల్ అమలు చేయాలి

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్, ఆగస్టు 31: ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ జిల్లా జేఏసీ చైర్మన్ బొంగాని వెంకటేశ్ గౌడ్, ఉపాధి హామీ ఉద్యోగులు వినతి పత్రం సమర్పించారు. శనివారం రామగుండం పర్యటనకు వచ్చిన సందర్భంగా పెద్దపల్లి వద్ద డిప్యూటీ సీఎంకు ఉపాధిహామీ ఉద్యోగులు తమ గోడును విన్నవించారు. ఇక్కడ వెంకటేశ్ గౌడ్, ఉపాధి హామీ ఉద్యోగులు రమేశ్ బాబు, సంతోష్ ఉన్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులను అదుకోండి

గోదావరిఖని, ఆగస్టు 31: ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల పేరిట మోసపోయిన బాధితులను ఆదుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా నాయకులు తెలంగాణ డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేశారు. గోదావరిఖని పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎంకు విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్ఎఫ్‌సీఎల్‌లో 490 మంది ఉద్యోగ బాధితుల కుంభకోణంపై ఇప్పటివరకు బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగలేదన్నారు. కేవలం 45 శాతం వరకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చారని, బాధితుల్లో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వందశాతం బాధితులకు తీసుకున్న డబ్బులను ఇప్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలన్నారు. అలాగే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల లేక ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి సింగరేణిలో అమలు పరచాలన్నారు. ఇక్కడ నాయకులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, తోకల రమేశ్, ఆడెపు శంకర్, పెండ్యాల రమేశ్ ఉన్నారు.

గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య వినతిపత్రం అందజేశారు. సింగరేణిలో చాలా కాలంగా కార్మికుల సమస్యలు పెడింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అధికారులతో సమానంగా కార్మికులకు రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. కార్మికులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణానికి బ్యాంకు ద్వారా రుణం మంజూరుకు చర్యలు తీసుకోవాలని, లాభాల్లో వాటాను 35శాతానికి పెంచే విధంగా చర్యలకు ఆదేశించాలన్నారు. ఇక్కడ యూనియన్ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, ఎంఏ గౌస్, మద్దెల దినేష్, రమేశ్‌కుమార్ ఉన్నారు. అలాగే మేడిపల్లి ఓసీపీ 4 ప్రభావిత మేడిపల్లి గ్రామ ఎస్సీ కాలనీ బాధితులు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కాలనీ భూ నిర్వాసితుల సమితి అధ్యక్షుడు సానపూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

ధాన్యం కొనుగోళ్లకు చర్యలు

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, ఆగస్టు31: వానకాలం 2024 -25 ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వానకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లూ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలన్నారు. కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయవద్దని స్పష్టం చేశారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఆర్డీవో రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 31: విద్యార్థులు ఉన్నత లక్షాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ సూచించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల కశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, న్యాయ సహాయం అందించడానికి మండల న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తున్నదని, న్యాయ సహాయం పొందాలనుకునే వారు సుల్తానాబాద్ కోర్టులో లీగల్ సర్వీసెస్ సెల్‌ను సంప్రదించ వచ్చన్నారు. చట్టాలపై విద్యార్థులకు వివరించారు. ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, న్యాయవాదులు శ్రీరాములు, రమేశ్, లక్ష్మీరాజం, సరోత్తంరెడ్డి, సత్యనారాయణ, శంకరయ్య, భూమయ్య, తిరుపతి, రాజేంద్రప్రసాద్, నర్సయ్య, విద్యార్థులున్నారు.

శని త్రయోదశి పూజలు

రామగిరి, ఆగస్టు 31 : నాగెపల్లిలోని శ్రీ హనుమాన్ ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం శనిత్రయోదశి పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతోపాటు అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఓదెలు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గద్దల శంకర్, ఆలయ కమిటీ సభ్యులున్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 31: ఎస్టీపీసీలో ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు జరిగిన ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో గోదావరిఖనికి చెందిన ఇండో అమెరికన్ పాఠశాల పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను శనివారం పాఠశాల డైరెక్టర్ హేమలత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు రామంచ నర్సింగరావు, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య అభినందించారు. ఖోఖో పోటీలో ప్రథమస్థానంలో రామ్‌చరణ్, మల్లిక్ వర్మ, రవికిరణ్, అలేఖ్యలు విజయం సాధించగా, అథ్లెటిక్స్ పరుగు పందెంలో దివ్య, భవ్య, సందేశ్ ద్వితీయ స్థానం సాధించారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

మంథని, ఆగస్టు 31: మంథని భవన నిర్మాణ కార్మికులకు నాలుగు రోజులుగా (న్యాక్) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో పెయింటింగ్, ట్రేడింగ్ శిక్షణ తరగతులను నిర్వహించారు. శనివారం ఏడీ రమేశ్ శిక్షణ పొందుతున్న భవన నిర్మాణ కార్మికులకు పెయింటింగ్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఇక్కడ శిక్షకుడు శ్రీనివాస్ రాములు తదితరులున్నారు.

విరమణ ఉద్యోగుల ట్రీ ప్లాంటేషన్

జ్యోతినగర్, ఆగస్టు 31: రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టుకు చెందిన పదిమంది ఉద్యోగులు, అధికారులు శనివారం ఉద్యోగ విరమణ చేయగా యాజమాన్యం వారితో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. టౌన్‌షిప్‌లోని అంబేద్కర్ పార్కులో ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనీస్ జీఎంఎస్‌కె సాహా విరమణ ఉద్యోగులు, కుటుంబ సభ్యులతో మొక్కలు నాటించారు. అనంతరం రాత్రి కాకతీయ ఆడిటోరియంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసింది. ఇక్కడ విరమణ ఉద్యోగులు టీవీఆర్ చంద్ర, శ్రీరామ్ సుదర్శన్ స్వామి, ఈశ్వరయ్య, శంకరయ్య, జే ఐలయ్య, డీ శంకరయ్య, టీ సత్యనారాయణ, పురుషోత్తం రాజు, చంద్రమౌళి, ఆదినారాయణ పట్నాయక్ ఉన్నారు.

ఓటర్ జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

మంథని రూరల్, ఆగస్టు 31: ఓటర్ జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మంథని ఆర్డీవో హనుమానాయక్ సూచించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ-2025 ఇంటింటా సర్వేలో భాగంగా మండలంలోని ఎక్లాస్‌పూర్ పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో హనుమానాయక్ శనివారం సందర్శించారు. బీఎల్‌వోల వద్ద ఉన్న రిజిష్టర్లను, ఓటరు జాబితాలను పరిశీలించారు. బీఎల్వోలు ఓటర్ జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అలాగే, ఎక్లాస్‌పూర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను బోధనలతోపాటు వసతులపై అడిగి తెలుసుకున్నారు.

ముగిసిన పాఠశాలల క్రీడోత్సవాలు

సుల్తానాబాద్, ఆగస్టు 31 : సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు విజయవంతంగా ముగిసాయి. శుక్రవారం రాత్రి జరిగిన ముగింపు సమావేశంలో గెలుపొందిన క్రీడాజట్లకు మాజీ జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశ్‌రావు, డీవైఎస్‌వో సురేశ్, సాన్వి డిఫెన్స్ అకాడమీ చైర్మన్ మునీందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ బహుమతులను అందజేశారు. ఇక్కడ సెయింట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపాల్ శోరెడ్డి, మండల కన్వీనర్ ప్రణయ్, జోన్ కన్వీనర్ రమేశ్, కిరణ్, పీఈటీలు దాసరి ప్రసాద్, సంధ్య, ఆసియా, సంపత్, మధూకర్, తదితరులున్నారు.

ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ

ఎలిగేడు, ఆగస్టు 31 : ఎలిగేడు మండలం ముప్పిరితోటలో గల భక్తాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు భూమి పూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు దాతలు ముందుకు వచ్చి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు విజయరమణారావుకు శాలువా కప్పి సన్మానించారు.

అతి భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, ఆగస్టు 31: రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లపై వరద నీటిని ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు, సిబ్బంది క్లియర్ చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువులను సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు.

నది పరీవాహకం వైపు వెళ్లొద్దు

అంతర్గాం, ఆగస్టు 31: ఎల్లంపల్లి పరివాహక ప్రాంతంలో వర్షాలు ఎక్కువ పడినందును శనివారం రాత్రి ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని కిందకి విడుదల చేస్తామని నది పరీవాహక ప్రాంతం వైపు ఎవరూ వెళ్లవద్దదని ప్రాజెక్టు విభాగం నెం.07 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జీ స్వామి పేర్కొన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని దిగువకు పశువులు, పశువుల కాపరులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

విరమణ ఉద్యోగికి సన్మానం

రామగిరి, ఆగస్టు 31 : సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-2లో సైటాఫీసులో ల్యాంప్ రూమ్ అటెండెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశ్వర్లును అధికారులు, తోటి కార్మికులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం ప్రాజెక్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు దంపతులను శాలువాతో సన్మానించి సింగరేణి సంస్థ అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడుతూ జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి వెంకటరమణ, మేనేజర్ రామారావు, నాగేశ్వరరావు, నాగరాజు, మురళి, ఐఎన్టీయూసీ నాయకులు కోట రవీందర్, రామిళ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్వచర్ల మాజీ సర్పంచులు ఎండీ మంజూర్, దేవ రామస్వామి, కరీంనగర్ ఏడీఈ పోతు జనార్దన్, పద్మశాలీ నాయకులు కొలిపాక సత్తయ్య, మెండె రాజ మొగిలు తెలంగాణ పద్మశాలీ సంఘం తరపున సన్మానించారు.

విమరణ హెచ్ఎంకు ..

రామగిరి, ఆగస్టు 31 మండలంలోని ఆదివారంపేట ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎం దామోదర్ రెడ్డిని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైదం కుమార్, సిబ్బంది, పూర్వ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 31: మండలంలోని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మురళి, డాక్టర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

- డిప్యూటీ సీఎం భట్టికి కార్మిక సంఘాల బహిరంగ లేఖ

గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు

గోదావరిఖని, ఆగస్టు 31 : సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయొద్దని, సంస్థకే కేటాయించాలని సింగరేణి కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం గోదావరిఖని పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బహిరంగ లేఖ రాశాయి. ఈ మేరకు గోదావరిఖని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సమావేశమై, మాట్లాడారు. సింగరేణి తన సొంత ఖర్చులతో అనేక బ్లాకులను గుర్తించి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి ఒప్పించేందుకు కృషిచేయాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కోలిండియాలో ఉన్న బ్లాకులను వేలం ద్వారా బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం సరికాదన్నారు. గుజరాత్‌లో మాత్రం అక్కడి సంస్థలకే కేటాయించిందని, సింగరేణికి కూడా అలాగే కేటాయించేలా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. ఇక్కడ ఐక్యవేదిక నాయకులు రియాజ్ అహ్మద్, టీ శ్రీనివాస్, ఐ కృష్ణ, కామేర గట్టయ్య, కుమారస్వామి, జీ రాములు, రత్నకుమార్, ఏ వెంకన్న, ఈ నరేశ్, దావు రమేశ్, బీ అశోక్, దేవి సత్యం, శేఖర్ ఉన్నారు.

అల్ఫోర్స్‌లో అకట్టుకున్న మాక్ అసెంబ్లీ

సుల్తానాబాద్ : అల్ఫోర్స్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్, ఆగస్టు 31: సుల్తానాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 7,8 తరగతి విద్యార్థులు శనివారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై తీసుకునే చర్యలపై అసెంబ్లీలో చర్చించే విధానాన్ని విద్యార్థులతో ప్రత్యక్షంగా నిర్వహించి వారికి అవగాహన కల్పించామన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి, గవర్నర్, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతి పక్ష నేతల తీరు, చర్చా విధానం ఎలా కొనసాగుతుందని తెలిపే విధానాన్ని వారితో చేయించడంతో విద్యార్థుల్లో చైతన్యం వెల్లివిరుస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో మంచి నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

చెరువు శిఖం భూములను కాపాడాలి

ఓదెల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

ఓదెల, ఆగస్టు 31: మండల కేంద్రంలోని చెరువులు, కుంటల శిఖం భూములు కబ్జా కోరల్లోంచి కాపాడాలని కోరుతూ మత్స్యకారులు శనివారం తహసీల్దార్ యాకన్న, ఇరిగేషన్ అధికారులు వినతి పత్రాలను వేర్వేరుగా అందజేశారు. చెరువులు, కుంటల విస్తీర్ణంపై సర్వే చేయించి కబ్జాకు గురైర శిఖం భూములను కాపాడాలని కోరారు. ఇక్కడ మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు మంద కొమురయ్య, ఉపాధ్యక్షుడు పెండెం రాములు, డైరెక్టర్‌లు తూడి సురేశ్, రాజయ్య, ప్రవీణ్, పిట్టల రవి, పెండెం ఓదెలు, పసెడ్ల స్వామి, మంద కృష్ణమూర్తి, సభ్యులు తదితరులు ఉన్నారు.

అఘాయిత్యాలపై కఠిన చట్టాలు తేవాలి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, అధ్యాపకులు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 31 : ప్రస్తుతం సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు, లైంగిక వేధింపుల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేయాలని సఖీ కేంద్రం అడ్మినిస్రేటర్ దారవేణి స్వప్న కోరారు. శనివారం పెద్దపల్లి గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో సఖీ కేంద్రం ఆధ